
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 312 | సోమవారం 15 సెప్టెంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-




# ఆర్డీటీ కోసం కదిలిన జనం

ఎమ్మెల్యేలు మంత్రుల ఇతర పాలకుల ఇళ్లను ముట్టడిస్తాం

ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేయించండి.. అనంత ప్రజలను కాపాడండి

ఫెర్రర్ కుటుంబానికి అండగా ఉంటాం

సేవ్ ఆర్డిటి అంటూ దద్దరిల్లిన కలెక్టరేట్.. వేలాదిగా తరలివచ్చిన ప్రజలు

దళిత సంఘాల ప్రజా సంఘాల ఐక్యవేదికలఆధ్వర్యంలో అనంతపురం కలెక్టరేట్ ముట్టడి

2







## ఇప్పటికి 3.17 కోట్ల మంది మహిళలు బస్సుల్లో ఉచిత ప్రయాణం

### రవాణా శాఖలమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**(అంకుశం ప్రతినిధి, అమరావతి, సెప్టెంబర్ 15):**



స్త్రీ శక్తి పథకం ప్రారంభమై నెల రోజులు పూర్తయింది. ఇప్పటి వరకు 3.17 కోట్ల మంది మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారు. తద్వారా రూ. 118 కోట్ల ఆర్థిక లబ్ధిని ప్రభుత్వం చేకూర్చింది. ఫ్రెండ్లీ ప్రభుత్వానికి కలెక్టర్ల సహకారం అవసరం రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

రెవెన్యూ వ్యవస్థను పీపుల్స్ ఫ్రెండ్లీగా మార్చేందుకు కలెక్టర్ల సహకారం అవసరం అని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కలెక్టర్ల సదస్సులో పేర్కొన్నారు. భూకబ్జాలను నిరోధించేందుకు ప్రత్యేకం చట్టం తీసుకువచ్చాం. ఫ్రీహోల్డ్ భూముల విషయంలో జరిగిన అక్రమాలను కూడా అరికట్టేలా చర్యలు చేపట్టాం. వివాదాల్లేని 22 ఏ భూములను ఆ జాబితాను నుంచి తొలగించేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి. ప్రైవేటు వ్యక్తుల పేరుతో రిజిస్ట్రేషన్ చేసిన భూములను కూడా రద్దు చేసే అధికారాలను కలెక్టర్లకు ఇచ్చాం.

**ప్రజల ప్రయోజనం కోసం కలెక్టర్లు పని చేయాలి : ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల్ని, ఆకాంక్షలను ప్రజల వద్దకు చేర్చటంలో కలెక్టర్లు ప్రధాన పాత్ర పోషించాలి. పథకాల అమలుతో ప్రజల సంతప్త స్థాయి పెరిగేలా కలెక్టర్లు వ్యవహరించాలి.

## టీచర్ పోస్టుల ఎంపిక ఫైనల్ జాబితా విడుదల

### 15,941 పోస్టుల భర్తీ.. సెకండ్ లిస్ట్ లేదా వెయిటింగ్ లిస్ట్ ఉండదు

### రాష్ట్ర పాఠశాల విద్య శాఖ కార్యదర్శి కోన శశిధర్




**(అంకుశం ప్రతినిధి, అమరావతి, సెప్టెంబర్ 15):**

డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియను కేవలం 150 రోజుల్లో పూర్తిచేసి, సెలెక్టెడ్ అభ్యర్థుల తుది జాబితాను సోమవారం విడుదల చేసినట్లు పాఠశాల విద్య శాఖ కార్యదర్శి కోన శశిధర్ పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ విజయరామ రాజు తో కలసి ఆయన మీడియాతో మాట్లాడుతూ..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డిఎస్సీ%-%2025 నియామక ప్రక్రియను విజయ వంతంగా పూర్తి చేసిందని, ఇది రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద మరియు అత్యంత పారదర్శక ఉపాధ్యాయ నియామక ప్రక్రియ అని తెలిపారు. ఈ ప్రక్రియ 2024 జూన్ 13వ తేదీన జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు నంబర్ 27తో మొదలైందని చెప్పారు. ఎక్కువ మంది అభ్యర్థులకు అవకాశాలు కల్పించడానికి, ప్రభుత్వం అక్టోబర్ 2024లో రెండవసారిగా టెట్ పరీక్ష నిర్వహించిందని వివరించారు. - మిగతా2లో

## క్షేత్ర స్థాయిలో పర్యటించండి..

# పేదల సమస్యలు తీర్చండి

ఆఫీసులో కూర్చొని పేపర్ మీద చూస్తే సవ్యంగానే కన్పిస్తుంది

అందుకే వాస్తవాలు గ్రహించి పని చేయాలి

యూరియా వినియోగం తగ్గించే రైతులకు బస్తాకు రూ. 800 ప్రోత్సాహకాలు

జీఎస్టీ సంస్కరణ ఫలాలు అందరికీ అందాలి

పాలనలో మొదటి ఏడాది పరీక్షలు పూర్తయ్యాయి

ఇక బాధ్యతతో పని చేయాల్సిన సమయం వచ్చింది

నాలుగో కలెక్టర్ల కాన్ఫరెన్స్ తొలి రోజు సమావేశంలో సీఎం దిశా నిర్దేశం



**(అంకుశం ప్రత్యేక ప్రతినిధి, అమరావతి, సెప్టెంబర్ 15):**

క్షేత్రస్థాయిలో పర్యటించి పేదల సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలెక్టర్లకు సూచించారు. సచివాలయంలోని ఐదో బ్లాకులో సీఎం చంద్రబాబు అధ్యక్షతన రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్ ప్రారంభం అయింది. ఇందులో భాగంగానే సోమవారం జిల్లాల్లో ప్రగతి, సంక్షేమ%-%అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్షించడంతో పాటు... కేటగిరీల వారీగా శాఖలపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఆఫీసులో కూర్చొని పేపర్ మీద చూస్తే అంతా చక్కగా ఉంటుంది.. సవ్యంగానే కన్పిస్తుంది. క్షేత్ర స్థాయిలో పర్యటించాలి. వాస్తవాలు గ్రహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు.లాజిస్టిక్స్, ఇన్ఫ్రా, స్వచ్ఛాంధ్ర, సర్క్యులర్ ఎకానమీ వంటి అంశాలపై చర్చించారు. సూపర్ సిక్స్, పీ4 అమలు వంటి అంశాల అమలు ఏ విధంగా జరుగుతున్నాయోననే అంశాన్ని కలెక్టర్లకు వివరించారు. దేశంలోనే అతిపెద్ద సంక్షేమ పథకం పెన్షన్లు. 64 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్ ఇస్తున్నాం. తల్లికి వందనం ద్వారా చదువుకునే ప్రతి విద్యార్థికి ఆర్థిక సాయం చేస్తున్నాం. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు వెళ్లే పరిస్థితులు వచ్చాయి. ఉచిత బస్సు అమలు చేయలేమని కొందరు విమర్శించారు. కానీ స్త్రీశక్తి పథకం సక్సెస్ అయింది. హంద్రీనీవా ప్రధాన కాలువను 100 రోజుల్లో పూర్తి చేసి కుప్పం వరకూ కష్ణా నీళ్లు తీసుకెళ్లాం. వారసత్వంగా వచ్చిన ఆస్తులను వివాదాలను సష్టించి కాజేసే పరిస్థితి నుంచి మార్చాలి. గతంలో భూ వివాదాలను సష్టించారు. రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు. దీన్ని సరి చేయాలి. రిజిస్ట్రేషన్ పత్రాలను ట్యాంపర్ చేయకుండా ఉండేలా రూపొందించే విధానం ఉండాలి. ఇక జీఎస్టీ రెండో దశ సంస్కరణల ఫలాలు ప్రజలందరికీ అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి. డబుల్ ఇంజన్ సర్కార్%-% డబుల్ డిజిట్ గ్రోత్ ఉండాలన్న లక్ష్యంతోనే పని చేస్తున్నాం. 2047 వరకూ 15 శాతం వద్ధి రేటు సాధించాలన్న లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. ప్రస్తుతం వద్ధిరేటు 10.5 శాతం ఉంది. ఈ ఏడాది తలసరి ఆదాయాన్ని రూ.3.47 లక్షలకు తీసుకెళ్లాలని ప్రయత్నిస్తున్నాం. - మిగతా2లో

# ఆర్డీటీ కోసం కదిలిన జనం

**(అంకుశం ప్రతినిధి, అనంతపురం, సెప్టెంబర్ 15):** అనంతపురం జిల్లాలో ప్రజా ఉద్యమంగా ఆర్డిటి సంస్థ వ్యవహారం మారుతుంది పాలకుల అధికార పార్టీ కూటమి కాలయాపనకు నిరసనగా అనంతలో జనం గలం ఇప్పారు భారీగా వేలాదిగా ఆర్డిటికీ అండగా తరలివచ్చి కలెక్టరేట్ ను ముట్టడించి నిరసన వ్యక్తం చేశారు ఇప్పటివరకు ప్రశాంతంగా నడుస్తున్న ఉద్యమం రాబోవు రోజుల్లో మరింత పెద్దదిగా మారే అవకాశం స్పష్టంగా కనబడుతుంది ఇది ప్రజా ఉద్యమంగా మారకముందే పాలకులు చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది మరి ఆర్డిటి వ్యవహారం కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం రాబోవు రోజుల్లో ఎలా వ్యవహరిస్తుంది అని ఇప్పుడు పెద్ద ఎత్తున చర్చనీయాంశం అవుతుంది ఇప్పటివరకు మేము నిత్యం పోరాడుతున్నాం కేంద్రంతో మాట్లాడుతున్నాం అని చెప్పే అధికార పార్టీ నాయకులు రాబోవు రోజుల్లో ప్రజలకు ఏం చెప్తారో అన్నది వేచి చూడాలి ఆర్డిటి ని కాపాడుకునేందుకు జనం కదులుతున్నారు ఫెర్రర్ కుటుంబానికి అండగా ఉంటామని ఆర్డిటి అనంతలోనే ఉండాలని అనంతపురం నగరం నడిబొడ్డులో నినదించారు ఒక్కసారిగా వేలాదిమంది రోడ్డు ఎక్కడంతో రాష్ట్రవ్యాప్తంగా ఆర్డిటి సమస్య చర్చనీయాంశమైంది మరి ప్రభుత్వం ఏ విధంగా పరిష్కరిస్తుందో దీనికి ముగింపు ఎలా ఇస్తుందో వేచి చూడాలి అనంతపురం రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ)కి ఎఫ్‌సీఆర్ఏను రెన్యూవల్ చేయించకపోతే పాలకుల ఇళ్లను ముట్టడిస్తామని దళిత సంఘాలు హెచ్చరించాయి. సోమవారం అనంతపురం పట్టణంలో దళిత సంఘాలు ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా నాయకులు దాస్ సాకే హరి చామలూరు గోపాల్ తదితరులు మాట్లాడుతూ.. ఎఫ్‌సీఆర్‌ను కేంద్ర ప్రభుత్వం రెండేళ్లుగా రెన్యూవల్ చేయకపోవడంతో ఆర్డీటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆస్పత్రులు మూతపడే అవకాశం ఉందన్నారు. తద్వారా పేద ప్రజలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం నెలకొందని అందుకు పాలకులు స్పందించాలని కోరారు.

ఎఫ్‌సీఆర్ఏ రెన్యువల్ చేయాలని ఇప్పటికే పలు సంఘాలు




శాంతి యుతంగా నిరసనలు తెలియజేసినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించడం లేదన్నారు. ఫెర్రర్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని వారు చేసిన సేవలు ఎప్పటికీ జిల్లా ప్రజలు గుర్తుంచుకుంటారని అన్నారు దీంతో 50 ఏళ్లుగా పేదలకు విద్య, వైద్యం, గృహ నిర్మాణం తదితర వాటి కోసం సహాయ సహకారాలు అందిస్తున్న ఆర్డీటీ సేవలు నిలిచిపోయే ప్రమాదం నెలకొందన్నారు.

**శాంతియుతంగా ర్యాలీ..**

అనంతపురం నడిబొడ్డున ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్స్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీలో వేలాది పాల్గొని ఆర్డీటీని రక్షించాలని నినాదాలు చేశారు. వీరికి అధికార, ప్రతిపక్ష పార్టీలు మద్దతు ప్రకటించాయి. వేలాది మంది ర్యాలీగా వెళ్లడంతో అనంతపురం నగరంలో కొద్దిసేపు ట్రాఫిక్ అంతరాయం కలిగింది. కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతకు దారి తీసింది. దీంతో పోలీసులు వారిని అదుపు చేయలేక నానా అవస్థలు పడ్డారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, లాయర్లు బిఎస్సార్ దాస్, ఎస్సీ ఎస్టీ జేఏసీ సంఘాల అధ్యక్షుడు సాకే హరి, చాములూరు రాజగోపాల్, నేరమెట్ల ఎల్లన్న, నార్పల బూసి, కుల్లాయి స్వామి, దళిత సర్పంచులు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు గుంతకల్ కుందుర్పి మడకశిర పెనుగొండ తదితర దళిత నాయకులు కళ్యాణ్ దుర్గం ఓబయ్య మహిళా నేతలు లక్ష్మీదేవి నారాయణమ్మ ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని మండలాలకు సంబంధించి ప్రజలు వేల సంఖ్యలో పాల్గొన్నారు అనంతపురంలో జరిగిన ర్యాలీతో రాజకీయ పార్టీలు అప్రమత్తమయ్యాయి ఆర్డిటి సమస్యను తమకు అనుకూలంగా మలుచుకునేందుకు రాబోవు రోజుల్లో అన్ని రాజకీయ పార్టీలు రోడ్డు ఎక్కే అవకాశం ఉంది ఈరోజు జరిగిన ఉద్యమం రాబోవు రోజుల్లో మరింత బలపడే అవకాశం కనబడుతోంది అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు కుల సంఘాలు కమ్యూనిస్టు పార్టీలు అందరూ కలిసి ఐక్య ఉద్యమం చేసే అవకాశం స్పష్టంగా కనబడుతోంది ఇదే జరిగితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పెద్ద తలనొప్పిగా మారే అవకాశం ఉంది ఇప్పటికైనా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆర్డిటి సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలని అనంతపురం జిల్లాలోని ప్రజలు మేధావులు కోరుతున్నారు

# ‘ఆ పప్పులు ఉడకవు.. శభాష్ భారత్’

రష్యా చమురు, ఆయుధ కొనుగోళ్ల విషయంలో భారత్‌పై ట్రంప్ కోపం ఇంకా చల్లారినట్లు కనిపించడం లేదు. ఈ క్రమంలో ఈయూ, జీ7, నాటో సహా పలు దేశాలపైనా ఆయన ఒత్తిడి చేస్తుండడం చూస్తున్నాం. అమెరికాలాగే ఆ దేశాలకు భారతీయ వస్తువులపై సుంకాల మోత మోగించాలంటూ సూచిస్తున్నారాయన. అయితే ఈ విషయంలో ఆయనకు చేదు అనుభవమే ఎదురవుతోంది!. తాజాగా ఈ పరిణామంపై రష్యా స్పందించింది. భారత్‌తో తమ సంబంధాలు స్థిరంగా కొనసాగుతున్నాయని.. ఇరు దేశాల సంబంధాలను దెబ్బ తీయాలనే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లో ఫలించబోవని స్పష్టం చేసింది. ఈ క్రమంలో అమెరికాకు మెత్తగా మొట్టికాయలు వేసింది. “ఇండియా-రష్యా సంబంధాలు స్థిరంగా, ధైర్యంగా ముందుకు సాగుతున్నాయి. ఈ బంధాన్ని భంగం చేయాలనే ప్రయత్నాలు విఫలం కాక తప్పదు. అమెరికా, నాటో దేశాల ఒత్తిడిని ఎదుర్కొంటూ రష్యా చమురు కొనుగోలు కొనసాగిస్తున్నందుకు ఇండియాను అభినందించాల్సిందే. బాహ్య బెదిరింపులు, విమర్శలు ఉన్నా, ఇండియా తన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొనసాగిస్తుండటం గమనార్హం అని రష్యా విదేశాంగ శాఖ ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ప్రకటనలో పేర్కొంది. ఇండియా వైఖరి.. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఇండియా-రష్యా స్నేహబంధం స్ఫూర్తి, సంప్రదాయాలపై ఆధారపడి ఉంది. ఇది అంతర్జాతీయ వ్యవహారాల్లో వ్యూహాత్మక స్వయం ఇండియా నిర్ణయాన్ని ప్రతిబింబిస్తోంది. ఇరు దేశాలు మిలిటరీ ఉత్పత్తులు, అంతరిక్ష మిషన్లు, అణు శక్తి, రష్యన్ చమురు పరిశోధనలో భారత పెట్టుబడులు వంటి రంగాల్లో పనిచేస్తున్నాయి. నూతన చెల్లింపు వ్యవస్థలు, జాతీయ కరెన్సీల వినియోగం, పరస్పర రవాణా మార్గాల అభివృద్ధి వంటి అంశాల్లో కూడా సహకారం కొనసాగుతోంది అని పేర్కొంది.



ఇదిలా ఉంటే.. ట్రంప్ నేతృత్వంలోని అమెరికా ప్రభుత్వం భారత ఉత్పత్తులపై తొలుత 25% ప్రతీకార సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. అటుపై రష్యా చమురు, రక్షణ సామాగ్రి కొనుగోళ్ల నేపథ్యంతో పెనాల్టీ కింద మరో 25% శాతం విధించారు. ఈ టారిఫ్‌లను భారత్ అన్యాయంగా పేర్కొంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం జాతీయ ప్రయోజనాల, మార్కెట్ అవసరాల ఆధారంగా జరుగుతోందని భారత్ స్పష్టం చేసింది. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో.. అమెరికా-భారత్ మధ్య వాణిజ్య ఒప్పందాలు నిలిచిపోయాయి. ఈ క్రమంలో ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలే చేశారు. రష్యా భారత్ ఆర్థిక వ్యవస్థలు డెడ్.. వాటి గురించి పట్టించుకోవాల్సిన అవసరం తనకు లేదంటూ సంచలన కామెంట్ చేశారు. అయినప్పటికీ.. అమెరికా ఒత్తిడికి తలవంచే ప్రసక్తే లేదని, స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే హక్కు తమ దేశానికి ఉందని భారత్ స్పష్టం చేసింది. ఇదిలా ఉండగానే ఉక్రెయిన్ శాంతి చర్చల్లో భాగంగా అలస్కాలో పుతిన్‌తో భేటీ తర్వాత ట్రంప్ స్వరం కాస్త తగ్గింది. ఉక్రెయిన్ డీల్ కుదిరితే భారత సుంకాల విషయంలో ఆలోచన చేయొచ్చని అన్నారాయన. అయితే.. అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదరాలంటే.. వ్యవసాయం, పాడి పరిశ్రమలపై రాయితీలు ఇవ్వలేమని కుండబద్దలు కొట్టేసింది. ఈ క్రమంలో.. ఈ రంగాలను రెడ్ లైన్స్‌గా అభివర్ణించింది. మరోవైపు.. ఎగుమతిదారులపై ప్రభావం తగ్గించేందుకు భారత ప్రభుత్వం ఆర్థిక మద్దతు ప్యాకేజీలు ప్రకటించే అవకాశముందనే విశ్లేషణ నడిచింది. ఈలోపు ట్రంప్-మోదీల పరస్పర సోషల్ మీడియా సంభాషణతో ఈ చర్చలు ముందుకు సాగవచ్చనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

# త్వరలో ట్రేడ్‌డీల్ కుదరనుందా?

**ఇంటర్నెట్‌డెస్క్:** అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల మోత మోగించడంతో భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చల్లో అనిశ్చితి నెలకొన్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు వాటిలో కదలిక రానున్నట్లు కనిపిస్తోంది. ఈ రోజు రాత్రికి అమెరికా ప్రతినిధి భారత్‌కు రానున్నారని కేంద్ర ప్రభుత్వ అధికారులు మీడియాకు వెల్లడించారు. దాంతో మంగళవారం రెండు దేశాల మధ్య మళ్లీ చర్చలు జరగనున్నాయని పేర్కొన్నాయి.

మార్చి నుంచి ట్రేడ్ డీల్ కోసం అమెరికా-భారత్ మధ్య వాణిజ్య చర్చలు జరుగుతోన్న సంగతి తెలిసిందే ఇప్పటివరకు ఇరు దేశాల ప్రతినిధులు ఐదు దఫాలుగా చర్చించారు. ఆరవ రౌండ్‌కోసం ఆగస్టు 25న యూఎస్ బృందం భారత్‌కు వస్తుందని భావించారు. కానీ సుంకాల ఎఫెక్ట్‌తో ఆ పర్యటన కాస్తా రద్దయింది. అయితే ఒప్పందంలో మొదటి దశను ఈ ఏడాది అక్టోబర్-నవంబర్ పూర్తి చేయాలని లక్ష్యంగా



పెట్టుకున్నారు. ఇదిలాఉంటే.. భారత ప్రధాని మోదీతో మాట్లాడేందుకు ఎదురుచూస్తున్నానంటూ ట్రంప్ పోస్ట్ పెట్టగా.. తాను కూడా అమెరికా అధ్యక్షుడితో మాట్లాడేందుకు ఎదురుచూస్తున్నానని మన ప్రధాని బదులిచ్చారు. ఈ నేపథ్యంలో యూఎస్ ప్రతినిధి భారత్ పర్యటన చోటుచేసుకుంటోంది.

రష్యాతో భారత్ కొనసాగిస్తున్న విధానాలపై ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో పదే పదే నోరుపారేసుకుంటున్న సంగతి తెలిసిందే. తాజా పరిణామాల వేళ.. నవారో మళ్లీ స్పందించారు. చర్చలకు భారత్‌ను ఒప్పించామనే అర్థంలో వ్యాఖ్యలు చేశారు. మరోవైపు ఇరుదేశాల మధ్య చర్చలు సానుకూలంగానే కొనసాగుతున్నాయని, ఇరుపక్షాలు సంతృప్తికరంగా ఉన్నాయని భారత వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ ఇటీవల పేర్కొన్నారు. మొదటి విడత ఒప్పందం నవంబర్ నాటికి ఖరారయ్యే అవకాశం ఉందన్నారు. వీటికి సంబంధించి చర్యలు చేపట్టాలని ఈ ఫిబ్రవరిలో భేటీ సందర్భంగా ట్రంప్-మోదీలు తమ ప్రతినిధి బృందాలను ఆదేశించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం భారత్ ఎగుమతులపై 50 శాతం అమెరికా సుంకాల భారం పడుతోంది.

## అమెరికా చెప్పినట్టు చేస్తే ప్రతిచర్యలు తప్పవు..
## చైనా స్ట్రాంగ్ వార్నింగ్

చైనా తోపాటు పలు దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు వాటిపై నాటో జీ7 దేశాలు టారిఫ్‌లు విధించాలని అమెరికా పిలుపునివ్వడంపై డ్రాగన్ కంట్రీ తీవ్రంగా స్పందించింది. కేవలం ఏకపక్షంగా వేధించేందుకు, ఆర్థిక బలప్రదర్శనకు అమెరికా ఇటువంటి చర్యలు చేపడుతోందని ఆరోపించింది. అమెరికా చెప్పినట్టు చేస్తే తాము ప్రతిచర్యలు చేపడతామని తీవ్ర హెచ్చరిక చేసింది. స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో సోమవారం నుంచి రెండు దేశాల ప్రతినిధుల మధ్య చర్చలు మొదలైన వేళ చైనా నుంచి ఈ స్పందన రావడం గమనార్హం.



రోజువారీ సాధారణ ప్రెస్ బ్రీఫింగ్స్‌లో భాగంగా చైనా విదేశాంగశాఖ ప్రతినిధి లిన్ జిన్ మాట్లాడుతూ.. ప్రపంచంలోని ఇతర దేశాల వలె రష్యాతో కూడా తమకు సాధారణ సంబంధాలున్నాయన్నారు. ఇది అంతర్జాతీయ చట్టాలకు పూర్తిగా అనుగుణంగానే ఉన్నట్లు పేర్కొన్నారు. అమెరికా చర్యలు ఏకపక్ష వేధింపులు, ఆర్థిక బలప్రదర్శనకు నిదర్శనమని మండిపడ్డారు. ఈ చర్యలు తీవ్ర స్థాయిలో అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలను దెబ్బతీస్తాయన్నారు. ప్రపంచ వాణిజ్య, పారిశ్రామిక పంపిణీ వ్యవస్థలపై కూడా ప్రతికూల ప్రభావం ఉంటుందని పేర్కొన్నారు. భయపెట్టడం, ఒత్తిడి చేయడం లాంటివి సమస్యలను పరిష్కరించలేవని ఎప్పుడో నిరూపితమైందని లిన్‌జిన్ అన్నారు. ఉక్రెయిన్ విషయంలో చైనా విధానం ఎప్పుడూ ఒక్కటేనని, కేవలం చర్చలు, సంప్రదింపులతోనే ఆచరణయోగ్యమైన పరిష్కార మార్గం లభిస్తుందని పేర్కొన్నారు. ఏకపక్ష ఆంక్షలను చైనా ఎప్పుడూ వ్యతిరేకిస్తుందని చెప్పారు. ఐరోపా, అమెరికా ఇప్పటికే రష్యాతో వ్యాపార లావాదేవీలు జరుపుతున్నాయని గుర్తుచేశారు. చైనా, రష్యా సంస్థల మధ్య సహకారం ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు అనుగుణంగా ఉంటుందని తెలిపారు.

## క్షేత్ర స్థాయిలో పర్యటించండి..
## పేదల సమస్యలు తీర్చండి







-మొదటిపేజీ తరువాయి

2029 నాటికి రూ.29 లక్షల జీఎస్డీపీ లక్ష్యం. అప్పటికి రూ.4.67 లక్షల తలసరి ఆదాయం లక్ష్యంగా మనం పని చేయాలి. భారత్ నెంబర్ 1 కావాలన్న ఆకాంక్షతోనే ప్రధాని మోదీ పని చేస్తున్నారు. భారత ఆర్థిక వ్యవస్థ 11వ స్థానం నుంచి 4 స్థానానికి చేరుకుంది. మరో 22 ఏళ్లలో స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తి అవుతుంది. ఆ సమయానికి భారత్ కూడా అగ్రస్థానానికి చేరుకుంటుంది. కేంద్రం 2047 వికసిత్ భారత్ ప్రణాళిక తయారు చేస్తే... ఏపీ 2047 స్వర్ణాంధ్ర విజన్ రూపొందించింది. ఇది అధికారులందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ కావాలి. భారత్ అభివృద్ధికి తోడుగా ఆంధ్రప్రదేశ్ కూడా అగ్రస్థానానికి ఎదగాలి.” అని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. కలెక్టర్ల సమావేశంలో మంత్రులు, సీఎస్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు పాలనలో మొదటి ఏడాది పరీక్షలు పూర్తి అయిపోయాయి. ఇక బాధ్యతగా పనిచేయాల్సిన సమయం వచ్చింది. వాట్సప్ గవర్నెన్సు ద్వారా పౌరసేవలు అందిస్తున్నాం. ఏఐ, డేటా లేక్ వంటి వాటి ద్వారా సమన్వయం చేసుకుంటూ వెళ్లాలి. పథకాలు, కార్యక్రమాల అమలు కోసం ఆర్టీజీఎస్ సేవల్ని ఉపయోగించుకోవాలి. సంపద సష్టించి ఆదాయాన్ని పెంచి సంక్షేమం అమలు చేస్తామని చెప్పాం. అదే విధంగా సూపర్ సిక్స్‌ను సక్సెస్ చేశాం. యూరియా వినియోగం తగ్గించే రైతులకు ప్రోత్సాహకాలు. బస్తాకు రూ.800 ప్రోత్సాహకం రైతులకు ఇద్దాం. ఈ సమావేశంలో సిఎస్.కె. విజయానంద్,డిజిపి హరీశ్ కుమార్ గుప్త, పలువురు మంత్రులు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, శాఖాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ పోస్టుల ఎంపిక ఫైనల్ జాబితా విడుదల

-మొదటిపేజీ తరువాయి

వందకు పైన కేసులు పెట్టినా ఏ ఆటంకం లేకుండా, విమర్శలకు తావు లేకుండా ఈ ఇని నిర్వహించామని, కేవలం 150 రోజుల్లో మొత్తం భర్తీ ప్రక్రియ పూర్తి చేశామని వివరించారు. డ్రాఫ్ట్ కీ పై లక్ష 40 వేల అభ్యంతరాలు వచ్చినా అన్నిటినీ సమర్థంగా జవాబు ఇచ్చామని తెలిపారు. గవర్నమెంట్ ఆర్డర్ నంబర్ 77, తేదీ ఆగస్టు 2, 2023 కింద వర్టికల్, మొట్ట మొదటిసారిగా హారిజాంటల్ రిజర్వేషన్లను అమలు చేశామని చెప్పారు. మొదటిసారిగా ఇ సబ్ క్లాసిఫికేషన్‌ను రాష్ట్రంలో గవర్నమెంట్ ఆర్డర్ నంబర్ 46, తేదీ ఏప్రిల్ 19, 2025 కింద ప్రవేశపెట్టామని వివరించారు. అదనంగా గవర్నమెంట్ ఆర్డర్ నంబర్ 47 ప్రకారం మెరిటోరియస్ స్పోర్ట్స్ పర్సన్స్‌కు 3% రిజర్వేషన్ అమలు చేశామని తెలిపారు. ఈ నియామకాలు ప్రభుత్వ, పంచాయతీరాజ్, మునిసిపల్ పాఠశాలలు, అలాగే ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్స్ కింద ఉన్న పాఠశాలలకు విస్తరించామని చెప్పారు. అభ్యర్థుల నుండి అద్భుతమైన స్పందన వచ్చిందని, ఏప్రిల్ 20 మరియు మే 15, 2025 మధ్య కాలంలో 3,36,300 అభ్యర్థుల నుండి 5,77,675 దరఖాస్తులు వచ్చాయని వివరించారు. ముఖ్యంగా 87% అభ్యర్థులు వారి మొదటి ప్రాధాన్యత పరీక్షా కేంద్రాన్ని కేటాయించడం జరిగిందన్నారు. కంప్యూటర్ ఆధారిత పరీక్షలు జూన్ 6 నుండి జులై 2, 2025 వరకు రెండు షిఫ్టుల్లో పటిష్టమైన భద్రతా చర్యలతో నిర్వహించామని తెలిపారు. ప్రాథమిక సమాధానాల కీ జులై 5న విడుదల చేసి, జులై 12 వరకు అభ్యంతరాలు స్వీకరించి, నిపుణుల సమీక్ష తర్వాత ఆగస్టు 1న ఫైనల్ కీ ప్రచురించామని వివరించారు. అభ్యర్థుల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, ఈ క్రింది ఫోన్ నంబర్లు (8125046997, 9398810958, 7995649286, 7995789286) ద్వారా సహాయం అందుబాటులో ఉందని కోన శశిధర్ వివరించారు.

## చట్టవిరుద్ధంగా ఉంటే..‘ఎస్ఐఆర్’ను రద్దు చేస్తాం

**ఇంటర్నెట్ డెస్క్:** బిహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఎన్నికల కమిషన్ అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా కనిపిస్తే మొత్తం ‘ఎస్ఐఆర్’ను రద్దు చేస్తామని సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌ను హెచ్చరించింది. అయితే రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణలో సరైన నిబంధనలను పాటించిందని భావిస్తున్నట్లు పేర్కొంది. బిహార్‌లో ఈసీ చేపట్టిన ఓటరు జాబితా సర్వేకు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యాన్ని విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం ఈ విషయంపై తాము అసంపూర్తి అభిప్రాయాలు వెల్లడించలేమని..అక్టోబర్ 7న తుది వాదనలు విన్న తర్వాత తీర్పును వెలువరిస్తామని అత్యున్నత న్యాయస్తానం స్పష్టం చేసింది. బిహార్ సమగ్ర ప్రత్యేక సవరణలో ఆధార్‌ను కూడా కచ్చితంగా గుర్తింపు కార్డుగా పరిగణించాలని ఇటీవల సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌కు మార్గదర్శకాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ముందస్తు సూచనలు ఉన్నప్పటికీ ఎన్నికల అధికారులు ఆధార్‌ను గుర్తింపు కార్డుగా అంగీకరించడానికి నిరాకరిస్తున్నారని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో న్యాయస్థానం ఎన్నికల కమిషన్ చూపిస్తున్న అభ్యంతరాలను తోసిపుచ్చింది. ఆధార్ పౌరసత్వాన్ని నిరూపించలేకపోయినప్పటికీ.. అది ప్రజల గుర్తింపుకు చట్టబద్ధమైన రుజువుగా మిగిలిపోయిందని స్పష్టం చేసింది.

వంతారాకు ఆలయ ఏనుగులు.. అందులో తప్పేం లేదన్న సుప్రీంకోర్టు

కాగా బిహార్ ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఓటరు జాబితాల ‘ప్రత్యేక సమగ్ర సవరణ’ పేరిట భాజపాతో కలిసి ఓట్ల చోరీకి ప్రయత్నిస్తోందని విపక్ష కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. గత కొన్నేళ్లుగా దేశంలో జరుగుతున్న అన్ని ఎన్నికల్లో ఇదే విధంగా ఓట్ల చోరీ జరిగిందని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇప్పటికే ఈ విషయంలో ఆధారాలను ప్రజలముందుకు తీసుకువచ్చామని..త్వరలో మరిన్ని ఆధారాలతో ఈసీ చేస్తున్న చట్ట వ్యతిరేక చర్యలను బయటపెడతామని హెచ్చరించారు.

## హిందూమతంలో సమానత్వం ఉంటే వేరే
## మతంలోకి ఎందుకు మారుతారు..?

హిందువుల్లో కొందరు తమ మతాన్ని వదిలి మరో మతంలోకి మారుతుండటంపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. హిందూ మతంలో సమానత్వం ఉంటే మరో మతంలోకి మారడమనేది ఉండదని అన్నారు. సోమవారం బెంగళూరులో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ‘హిందూ మతంలో సమానత్వం ఉంటే ఎవరైనా ఎందుకు వేరే మతంలోకి మారతారు..?’ అని సిద్ధరామయ్య ప్రశ్నించారు. ప్రజలను మతం మారమని ఏ రాజకీయ పార్టీ కోరదని, అయినప్పటికీ మతమార్పిడులు జరుగుతున్నాయని అన్నారు. అది వారి హక్కు అని చెప్పారు. ‘హిందూమతంలో సమానత్వమే ఉంటే అంటరానితనం ఇంకా ఎందుకు మిగిలి ఉంది..? అంటరానితనాన్ని మనం సృష్టించామా..? ఇస్లాం, క్రైస్తవం, ఇతర ఏ మతాల్లోనైనా అసమానత్వం ఉండొచ్చు. మేముకానీ బీజేపీకానీ ఎవరినీ మతం మారమని కోరం, ప్రజలే మతం మారుతుంటారు, అది వారి హక్కు కూడా’ అని సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. హిందువులను టార్గెట్ చేస్తూ కర్ణాటక

# రెడ్డి సంక్షేమ సంఘం ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరైన టిడిపి యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి

- రెడ్డి అంటే ఒక ధైర్యం-రెడ్డి అంటే ఒక భరోసా
- ఆపదలో ఉన్నవారిని ఆదుకుని సాయం చేసే గుణం రెడ్డి కులానిది
- అటువంటి రెడ్డి కులంలో పుట్టడం మనందరం చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నా






**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 15:** చరిత్ర లో కి వెళితే1445 వరకూ వేమారెడ్డి ప్రస్తుత ప్రకాశం జిల్లా అద్దంకి రాజధానిగా పాలించిన గొప్పవీరుడు. ఆతర్వాత బద్దారెడ్డి, వారి కుమారుడు తదితర రెడ్లు అక్కడ నుండి పాలన చేసారని తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో మనందరం భూమి ఆధారంగా జీవనం సాగించడం వలన భూమంచి రెడ్లుగా పిలవబడుతున్నాం కానీ నిజానికి రెడ్లు అంతాఒక్కటేనని మన మూలాలు తమిళనాడు నుండి వచ్చినట్లు చరిత్ర చెపుతున్నా ..రాజకీయరంగంలో నీలం సంజీవరెడ్డి నుండి మొన్న వైయస్ జగన్మోహనరెడ్డి వరకూ చాలామంది రెడ్లు రాష్ట్రాన్ని పరిపాలించారని సినీరంగాన యంయస్ రెడ్డి , సి నారాయణరెడ్డి , మన జిల్లా నుండి యస్వీకృష్ణారెడ్డి , అచ్చిరెడ్డి ఇలా చాలామంది రెడ్లు రాణించారని ఇంతకు ముందు ఎవరికైనా ఇబ్బంది వస్తే ఆదుకునేందుకు ముందువరుసలో నిలబడిన వ్యక్తి ఎవరంటే స్వర్గీయ నల్లమిల్లి మూలారెడ్డి అని అందరూ చెపుతారు. ఫైనాన్స్ వ్యాపారంతో బాటు ఇతర ఏ వ్యాపారాలు చేసే రెడ్డి సోదరులకు ఇబ్బంది వచ్చినా ఆదుకునేందుకు మేము ముందుంటాం పేదరికంలో ఉన్న రెడ్లందరికీ సహాయం అందించేందుకు మనమందరం ముందు ఉండాలని అన్నారు.

# కోస్తాంధ్ర రెడ్డిసంక్షేమ సంఘం ప్రమాణ స్వీకార మహొత్సవంలో పాల్గొన్న రాష్ట్ర రెడ్డి సోదరులు






**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 15:** తూర్పుగోదావరి జిల్లా, బిక్కవోలు మండలం కొమరిపాలెం గ్రామంలో నూతనంగా ఏర్పడిన కొమరిపాలెం రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారం అతిరథ మహారాజుల మధ్య ఘనంగా నిర్వహించారు. పార్టీలకతీతంగా గ్రామంలోని రెడ్డి కులస్తులందరూ ఏకతాటి మీదకు వచ్చి ఈ సంఘం ఏర్పాటు చేయడంతో ఆదివారం సాయంత్రం కొమరిపాలెం గ్రామంలోని కళ్యాణమండపం వద్ద ప్రమాణ స్వీకార ఉత్సవం అట్టహాసంగా జరిగింది. సంఘం అధ్యక్షులుగా ద్వారంపూడి వెంకటరెడ్డి (%ణం=%), గౌరవ అధ్యక్షులుగా కొవ్వూరి సత్యనారాయణరెడ్డి( సత్తిబాబు), తాడి శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మండ ప్రసాద్ రెడ్డి తదితర కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. టిడిపి, వైయస్సార్సీపి పార్టీలకు చెందిన నాయకులు, స్థానిక రైస్ మిల్లుల అధినేతలు, పలువురు పారిశ్రామికవేత్తలు, ప్రముఖ వైద్యులు ఒకే వేదికపై ఆసీనులు కావడంతో ఈ కార్యక్రమానికి ప్రాముఖ్యత సంతరించుకుంది. ఎక్కడ జరిగనటువంటి అట్టహాసంగా కొమరిపాలెం గ్రామంలో రెడ్డి సంక్షేమ సంఘం ప్రమాణ స్వీకారోత్సవం జరగడంతో పండగ వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్రి త్రినాధ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్తి వీ రెడ్డి, కోశాధికారి మల్లిడి సూరారెడ్డి, యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు తాడి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, టిడిపి యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి, కేపిఆర్ ఇండస్ట్రీస్ అధినేత కొవ్వూరి పాపారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ కర్రి వెంకట ముకుంద రెడ్డి, డాక్టర్ జి ఎస్ ఎన్ రెడ్డి, డాక్టర్ తేతల నవీన్ రెడ్డి, సూరారెడ్డి నర్సింగ్ హోం అధినేత డాక్టర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జనం కోసం కదిలిన పరిటాల శ్రీరామ్





- తాడిమర్రి మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం
- నేరుగా తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లిన పరిటాల శ్రీరామ్
- బాధితుల సమస్యలను ఎందుకు పరిష్కరించడం లేదని శ్రీరామ్ నిలదీత

**అందుకోసం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 15:** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలో ప్రజల సమస్యల కోసం కదిలిన పరిటాల శ్రీరామ్ ఎన్నో రోజులుగా ఒక సమస్యను చెప్తున్న పట్టించుకోకపోవడంతో నేరుగా పరిటాల శ్రీరామ్ రంగంలోకి దిగారు అతని వెంటబెట్టుకొని ఎమ్మార్వో కార్యాలయానికి బయలుదేరడంతో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తాడిమర్రి ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకున్నారు పరిటాల శ్రీరామ్ చేసిన ఈ చర్యతోకార్యకర్తల్లో నూతన ఉత్సాహం ఏర్పడిందితాడిమర్రి మండలంలో నెలకొన్న రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యంపై ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులు మండల పరిధిలోని భూ సమస్యల పరిష్కారం బాధితులు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదు. కొందరు వీఆర్ఓలు తహసీల్దార్ పేరు చెప్పి.. దాట వేస్తుండగా తహసీల్దార్ కార్యాలయంలో కూడా సరైన సమాధానం లేకపోవడంతో పలువురు బాధితులు శ్రీరామ్ వద్దకు వెళ్లారు. దీనిపై ఫోన్ ద్వారా సమస్య వివరించిన పట్టించుకోకపోవడంతో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న గ్రీవెన్స్ కు శ్రీరామ్ బాధితులతో కలసి వెళ్లారు. తహసీల్దార్ వద్దకు వెళ్లిన బాధితుల ఆవేదనను వినిపించారు. కొన్ని ఉదాహరణలను కూడా చూపిస్తూ.. ఎందుకు వీటిని పరిష్కరించడం లేదన్నారు. సమాధానం దాట వేస్తున్న వీఆర్ఓలను కూడా అధికారులు పిలిపించారు. వారు ఒకరిపై ఒకరు చెప్పుకోవడంతో బాధితులు, శ్రీరామ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. తాతల కాలం నుండి ఉన్న భూమిని ఇతరుల పేరు మీదకి మార్చడం.. ఆస్తులను తగ్గించడం లాంటివి చేశారన్నారు. అసలు తమ ప్రమేయం లేకుండా రికార్డులు ఎలా మారుస్తారని బాధితులు నిలదీశారు. దీనిపై తహసీల్దార్ అసలు పట్టించుకోవడం లేదని ఆయన ముందే చెప్పారు. శ్రీరామ్ మాట్లాడుతూ న్యాయమైన వాటిని కూడా పరిష్కరించడానికి నెలల తరబడి తిప్పడం సరైంది కాదని.. ఇక నుంచి ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేయడం సరైంది కాదన్నారు.

# అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

**పి జి ఆర్ ఎస్ కు 334 అర్జీలు.**




అంకుశం న్యూస్ అనంతపురంసెప్టెంబర్,15:- జిల్లా లోని సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యలు పరిష్కారం అవుతాయని అర్జీదారులు ఎంతో ఆశతో ప్రజా సమస్యల పరిష్కారవేదికకార్యక్రమము. నకు వస్తారని అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణన్ శర్మ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్)ప్రజా సమస్యలపరిష్కారకార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తోపాటు అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్ఓ మలోలా , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, రామకృష్ణారెడ్డి , రామ్మోహన్, మల్లికార్జునుడు, వ్యవసాయశాఖఅధికారిఉమామహేశ్వరమ్మ హాజరై ప్రజల నుండి 334 దాకా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ నారాయణన్ శర్మ మాట్లాడుతూ.... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీతగడువు లోపుతప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలనుపరిష్కరించాలన్నారు మండల స్థాయి అధికారులు ఆయాశాఖలద్వారాస్వీకరించిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. చాలావరకుకొన్నిమండలాలలో రెవెన్యూ, మునిసిపల్, డి ఆర్ డి ఏ, వ్యవసాయ శాఖ, డ్వామా తదితర శాఖలలో అర్జీలు పెండింగ్ లో ఉన్నందున వాటిని పారదర్శకంగా పరిష్కార మార్గాల చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి అర్జీదారులు పెన్షన్ల మంజూరు, ఇంటి స్థలాలు, రేషన్ కార్డులు మంజూరు, భూ సమస్యల పరిష్కారం తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బొల్లాను ఘనంగా సన్మానించిన నర్ర మారెళ్ళ గ్రామపంచాయతీ టిడిపి నాయకులు



**కనిగిరి సెప్టెంబర్ 15 అంకుశం న్యూస్ :**కనిగిరి నియోజకవర్గం పామూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులతో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బొల్లా నరసింహారావును సోమవారం మహాలక్ష్మి మిల్క్ డైరీలో మండలంలోని నర్ర మారెళ్ళ గ్రామపంచాయతీ టిడిపి నాయకులు శాలువతో సత్కరించి అభినందించారు. నర్ర మారెళ్ళ గ్రామపంచాయతీ టిడిపి నాయకులు, మాజీ మండల పరిషత్ అధ్యక్షులు గుంటుపల్లి దశరధ రామయ్య, టిఎన్ఎస్ వి జిల్లా కార్యదర్శి పోక నాయుడు బాబు, గుంటుపల్లి సుబ్బరాయుడు, గుంటుపల్లి చెంచురామయ్య, చిట్టెటి మాల కొండయ్య, దగ్గుల రవీంద్ర రెడ్డి, గ్రామ టిడిపి అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు, ఈదల వెంకటరమణయ్య, పోక శంకర్, గంధం పప్పు దాస్, గంధం రాజారత్నం, తదితర టిడిపి శ్రేణులు బొల్లా నరసింహారావును సన్మానించి, అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

# సత్ఫలితాలిచ్చిన మెగా డీఎస్సీ ఉచిత కోచింగ్

- బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో ఆన్ లైన్, ఆఫ్ లైన్ శిక్షణ
- 241 మంది బీసీ అభ్యర్థులు టీచర్లగా నియామకం
- సివిల్ సర్వీసెస్ కోచింగ్ తోనూ ప్రభుత్వ ఉద్యోగులుగా మరికొందరు
- ప్రభుత్వ ఉద్యోగాలుగా బీసీ యువతే లక్ష్యం :
- బీసీ సంక్షేమ శాఖమంత్రి సవిత






**అంకుశం ప్రతినిధి అమరావతి : సెప్టెంబర్ 15:** బీసీ నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాల సాధనకు సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకున్న సత్ఫలితాలిస్తున్నాయి. వివిధ పోటీ పరీక్షల నిమిత్తం బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా డీఎస్సీ, సివిల్స్ కోచింగ్ ను వెనుకబడిన తరగతుల నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం శిక్షణ అందజేసింది. ఈ శిక్షణతో తాజాగా నిర్వహించిన డీఎస్సీ సహా పలు ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షల్లో బీసీ నిరుద్యోగ అభ్యర్థులు సత్తా చాటారు. కూటమి ప్రభుత్వం అందజేసిన శిక్షణను సద్వినియోగం చేసుకుంటూ, 241 మంది టీచర్ పోస్టులు సాధించగా, బ్యాంకు, పోలీసు సహా ఇతర ప్రభుత్వ పోస్టులను కూడా బీసీ అభ్యర్థులు సాధించారు. 2024 జూన్ లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం బీసీలకు వెన్నుదన్నుగా నిలిచింది. ముఖ్యంగా బీసీ యువతను ఉన్నత స్థానాల్లో నిలపాలన్న లక్ష్యంతో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యలో బీసీ స్టడీ సర్కిల్ ద్వారా మెగా డీఎస్సీ, సివిల్స్ సర్వీసెస్ కు ఉచిత కోచింగ్ అందజేసింది. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ నిర్వహణ చేపట్టింది. అత్యధిక ఉపాధ్యాయ పోస్టులను బీసీ నిరుద్యోగ యువత సాధించాలన్న లక్ష్యంతో బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా అన్ని జిల్లా కేంద్రాల్లోనూ ఉచిత కోచింగ్ సెంటర్లు ప్రారంభించింది. జిల్లా కేంద్రానికి సుదూరంలో ఉండే మహిళలు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు చేసుకునే వారి సౌలభ్యం కోసం ఆన్ లైన్ ద్వారా కూడా ఉచిత డీఎస్సీ శిక్షణ అందజేసింది. ఇలా ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా 6,470 మందికి బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా మెగా డీఎస్సీ సన్నద్ధతకు ఉచిత శిక్షణ అందజేశారు. సివిల్ సర్వెసెస్ కు కూడా 83 మంది బీసీ అభ్యర్థులకు కూటమి ప్రభుత్వం ఉచిత శిక్షణ అందజేసింది. రాష్ట్ర స్థాయిలో విజయవాడలోని గొల్లపూడి బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో ఉచిత శిక్షణ అందజేసింది.

241 మంది టీచర్లగా బీసీ బిడ్డలు...లిబీసీ యువత అత్యధిక ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలన్న సంకల్పంతో నిర్వహించిన ఉచిత డీఎస్సీ, సివిల్ సర్వీసెస్ శిక్షణ ఎంతో దోహదం చేసింది. బీసీ స్టడీ సర్కిళ్ల ఉచిత శిక్షణ కేంద్రాల ద్వారా 1,674 మందికి, ఆన్ లైన్ లో ద్వారా మరో 4,774 మందికి.. మొత్తం 6,470 మందికి ఉచిత శిక్షణ డీఎస్సీ శిక్షణ అందజేశారు. వారిలో 241 మంది బీసీ అభ్యర్థులు టీచర్లగా ఎంపికయ్యారు. కర్నూల్ నుంచి 36, అనకాపల్లి నుంచి 40, నెల్లూరు నుంచి 17, కృష్ణా నుంచి 10 మంది బీసీ అభ్యర్థులు టీచర్లగా ఎంపికయ్యారు. ఈస్ట్ గోదావరి నుంచి ఆరుగురు, చిత్తూరు నుంచి ఎనిమిది, పల్నాడు నుంచి ముగ్గురు, కడప నుంచి 12 మంది ఉపాధ్యాయులుగా నియమితులయ్యారు. పార్వతీపురం మన్యం,బాపట్ల, నంద్యాల నుంచి ఒక్కొక్కరు, అనంతపురం, ఏలూరు, శ్రీకాకుళం నుంచి ఏడుగురు చొప్పున, అన్నమయ్య, కోనసీమ నుంచి ముగ్గురు చొప్పున టీచర్ పోస్టులకు ఎంపికయ్యారు. గుంటూరు నుంచి 12 మంది, కాకినాడ నుంచి నలుగురు, ఎన్టీఆర్ జిల్లా నుంచి ఆరుగురు, ప్రకాశం నుంచి ఎనిమిది మంది గురువులుగా ఎంపికయ్యారు. సత్యసాయి జిల్లా నుంచి ఇద్దరు, తిరుపతి నుంచి 13 మంది, విశాఖపట్నం నుంచి అయిదుగురు, విజయనగరం నుంచి 14 మంది, వెస్ట్ గోదావరి 12 మంది బీసీ అభ్యర్థులుగా టీచర్లగా బాధ్యతలు చేపట్టనున్నారు.

**సత్ఫలితాలిచ్చిన సివిల్ సర్వీసెస్ కోచింగ్**

మెగా డీస్సీతో పాటు సివిల్ సర్వీసెస్ కోచింగ్ కూటమి ప్రభుత్వం అందజేసింది. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఈ కోచింగ్ వల్ల కూడా బీసీ నిరుద్యోగ యువత ఎంతో లబ్ధిపొందింది. కేవలం అయిదు నెలల పాటు సాగిన ఈ కోచింగ్ వల్ల గ్రూప్ 2 మెయిన్స్ కు 12 మంది, ఆర్.ఆర్.బి లెవల్ 1కు పది మంది, ఎఫ్.ఆర్.వో ప్రిలిమ్స్ కు ఇద్దరు, మెయిన్ కు ఒకరు అర్హత సాధించారు. ఆరుగురు అభ్యర్థులు పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. ఆర్.ఆర్.బి లోకో పైలట్ గా మరో అభ్యర్థి ఎంపికయ్యాడు. బెల్, గేట్ లో ఒక్కొక్కరు అర్హత సాధించారు. ఎస్.ఐ ప్రిలిమ్స్ ఎగ్జామ్ లో మరో అభ్యర్థి విజయం సాధించాడు. ఇలా సివిల్ సర్వీసెస్ ఉచిత కోచింగ్ ను బీసీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకున్నారు.

**ప్రభుత్వ ఉద్యోగులుగా బీసీ యువత**

అత్యధిక ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీ యువత స్థిరపడాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం. ఇందుకోసం ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీ, సివిల్ సర్వీసెస్ కోసం బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ నిర్వహించాం. ప్రభుత్వ సంకల్పాన్ని బీసీ యువత నిజం చేస్తూ, 241 మంది ఉపాధ్యాయులుగా నియమిమతులయ్యారు. సివిల్ సర్వీసెస్ కోచింగ్ వల్ల కూడా కొందరు బీసీ అభ్యర్థులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. ఇదే స్ఫూర్తితో బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేలా బీసీ నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వనున్నాం. బీసీ నిరుద్యోగ యువతకు డీఎస్సీ, సివిల్ సర్వీసెస్ ఉచిత కోచింగ్ ఇచ్చినందుకు కేంద్ర ప్రభుత్వం ఏపీ బీసీ సంక్షేమ శాఖకు స్కోచ్ అవార్డు అందజేసింది.


## టీటీడీకి ఎలక్ట్రిక్ వాహనం విరాళం



**అంకుశం న్యూస్ తిరుమల సెప్టెంబర్ 15:** బెంగుళూరుకు చెందిన టివోల్ట్ ఎలక్ట్రిక్ వెహికిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.15,94,962 విలువైన మొంట్రా ఎలక్ట్రిక్ ఏవియేటర్ (e-SCV) వాహనాన్ని సోమవారం టీటీడీకి విరాళంగా అందించింది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు శ్రీవారి ఆలయం ముందు వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి తాళాలను శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

# క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లను ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

## – క్యాన్సర్ వ్యాధిని పారదోలదాం – MLA నల్లమిల్లి





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 15:** బిక్కవోలు మండలం బలభద్రపురంలో బసవతారకం ఇండో – అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ & రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో "క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్" లను ప్రారంభించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ .. బలబద్రపురం గ్రామంలో క్యాన్సర్ వ్యాధి ప్రభాలుతా ఉంది ఎక్కువ మంది ప్రజలు క్యాన్సర్ వ్యాధి బారిన పడుతూ ఉన్నారు అని వార్తలు వస్తున్న నేపథ్యంలో నేను అసెంబ్లీ సమావేశాలలో ఆ విషయం గురించి ప్రస్తావించడం ప్రభుత్వం కూడా సత్వర చర్యలు చేపట్టడం జరిగింది. ప్రభుత్వం ఎక్కడ ఇంటింటికి స్క్రీనింగ్ టెస్ట్ లు చేయాలని తలపెట్టినప్పుడు కొంతమంది తప్పుడుగా ప్రచారం సోషల్ మీడియా లో ప్రచారం చేయడం తో ఆస్తుల విలువ తగ్గిపోతాయని దుష్ప్రచారం చేయడంతో ప్రజలలో ఒక భయాందోళన పరిస్థితి నెలకొని స్క్రీన్ టెస్ట్ లు పట్ల స్పందన లేకపోవడం జరిగింది. అటువంటి పరిస్థితుల్లో ఆరోజు ప్రజలలో నెలకొన్న భయాందోళనల దృష్ట్యా మూడు రోజుల తర్వాత ఆ క్యాంపు ని విరమించుకోవడం జరిగింది. మరో ప్రక్క ఇక్కడ ఇటువంటి పరిస్థితులు ఎందుకు వస్తున్నాయి అని అన్వేషించేందుకుగాను పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు స్టడీ చేయడం జరుగుతుంది. వాళ్లు కూడా వీరికి ఈ అసైన్మెంట్ అప్పచెప్పడం జరిగింది. వారు ఆరు నెలలుగా డిఫరెంట్ డిఫరెంట్ శాంపిల్స్ కలెక్ట్ చేస్తూ అలాగే ఈ చుట్టుపక్కల ఉన్న వివిధ కాలుష్య పరిశ్రమల నుండి వచ్చే వాటి శాంపిల్స్ ని కూడా కలెక్ట్ చేసి స్టడీ చేస్తున్నారు. రంగరాయ మెడికల్ కళాశాల వారు ఇక్కడ పరీక్షలు నిర్వహించి 1,295 మందికి పరీక్షలు చేస్తే వాటిలో 65 మంది క్యాన్సర్ పేషెంట్లు ఉన్నట్లు గుర్తించడం జరిగింది. ఇది నేషనల్ యావరేజ్ కంటే చాలా ఎక్కువగా ఉన్న పరిస్థితుల్లో నేషనల్ మీడియా ఈ సంఘటనపై స్పందించడం దాంతో బాలకృష్ణ నారా బ్రాహ్మణి బలబద్రపురం గ్రామంలో క్యాన్సర్ పేషంట్లకు సహాయం అందించాలని నిర్ణయించుకోవడం బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా సాయం అందించాలని వారు నాతో మాట్లాడడం తద్వారా ఈరోజు ఇక్కడ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది.

ప్రతినెలా మూడేసి రోజులు చొప్పున మూడు నెలల పాటు ఇక్కడ క్యాంప్ ఏర్పాటు చేసి స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి అవసరమైన వైద్య సహాయం చేయడం జరుగుతుంది. అదే విధంగా నేను బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ కి వెళ్ళినప్పుడు మహిళలు ఇబ్బంది పడుతున్న సర్వైకల్ క్యాన్సర్ రాకుండా వ్యాక్సిన్ ఏ విధంగా అందించాలని ఒక బలభద్రపురం గ్రామమే కాకుండా నియోజకవర్గం మొత్తం మీద కనీసం ఒక వెయ్యి మంది మహిళలకు ఈ వ్యాక్సిన్ అందించాలని వారిని కోరడం, అందుకు వారు సానుకూలంగా స్పందించి మేము కంపెనీస్ తో మాట్లాడి 50% రాయితీ మీద వ్యాక్సిన్ అందిస్తామని వారు చెప్పడం జరిగింది. చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన %ా%4 కార్యక్రమంలో ఈ వ్యాక్సినేషన్ జరపాలని మేము నిర్ణయించడం, కార్యక్రమానికి స్పందిస్తున్న పారిశ్రామిక వేత్తల భాగస్వామ్యంతో నియోజకవర్గంలో కనీసం 1000 నుండి 1500 మంది మహిళలకు ఈ వ్యాక్సిన్ వేయించేందుకు కృషి చేయనున్నాము.

ఈ వ్యాక్సిన్ చాలా ఖరీదైనది కాబట్టి సామాన్యులు భరించలేరనే ఉద్దేశంతో బసవతారకం హాస్పిటల్ వారి సౌజన్యంతో సిఎస్ఆర్ ఫండ్స్ తో ఉచితంగా ఏ విధంగా వ్యాక్సిన్ వేయించాలి అలాగే ఏ వయసు వారికి ఎన్ని డోసులు వేయించాలి అనేది ఒక ప్రణాళిక సిద్ధం చేసుకుని ముందుకు తీసుకొని వెళ్ళనున్నాము. ముఖ్యంగా ప్రజలందరికీ విజ్ఞప్తి చేసేది ఒకటే. ఆరోగ్యమే మహాభాగ్యం అని మన పూర్వీకులు చెప్పి ఉన్నారు కావున ప్రజలందరూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలి ఈ రోజు రకరకాల కారణాలవల్ల ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారు. మనం తినే తిండి వల్ల గాని చుట్టుపక్కల కాలుష్య పరిశ్రమల వల్ల గాని ఈ అనర్థం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ వాడకం వలన క్యాన్సర్ ఎక్కువగా సంభవిస్తుందని గుర్తించి యూరియా వాడకంపై కూడా ప్రజల్లో అవేర్నెస్ తీసుకుని వస్తుంది. ఈరోజు ఇక్కడకు పెద్ద ఎత్తున వైద్య సిబ్బంది రావడం జరిగింది. మామోగ్రఫీ ఎక్సరేసు అల్ట్రాసౌండ్ ఇవన్నీ తీసుకొని రావడం జరిగింది. అన్ని రకాల పరీక్షలు నిర్వహించి అనుమానితులకు అవసరమైన వైద్య సహాయం చేయడం జరుగుతుంది. ఇందుకు సహకరించి గ్రామంలో ఆరోగ్య సంరక్షణ కోసం కృషి చేయవలసిందిగా అందరినీ కోరిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ సిబ్బంది,అనపర్తి నియోజకవర్గ, బిక్కవోలు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

# జిల్లాకు కొత్తగా 6,57,248 క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రైస్ కార్డులు ప్రభుత్వం నుంచి సరఫరా

– : జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ





**అంకుశం న్యూస్ అనంతపురం, సెప్టెంబర్ 15 :** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలో జిల్లాకు సంబంధించి కొత్తగా 6,57,248 క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రైస్ కార్డులు ప్రభుత్వం నుంచి సరఫరా చేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తెలిపారు. సోమవారం అనంతపురం నగరంలోని అశోక్ నగర్ లో సచివాలయ ఉద్యోగుల ద్వారా కార్డుదారుల ఇంటి వద్దనే వారికి సంబంధించిన క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రైస్ కార్డులను జాయింట్ కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ జిల్లాలోని అన్ని మండలాల్లో ఈరోజు ప్రారంభమైందన్నారు. స్మార్ట్ రైస్ కార్డులను సంబంధిత గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ద్వారా కార్డుదారుల ఇంటి వద్దనే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్మార్ట్ రైస్ కార్డులను పంపిణీ చేయాలని అర్బన్ తహసీల్దార్, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్లను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. స్మార్ట్ రైస్ కార్డులను కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, అర్బన్ తహసీల్దార్ హరికుమార్, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ భాష, సచివాలయ ఉద్యోగులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# టీటీడీ ట్రస్ట్ లకు రూ 20 లక్షల విరాళం



**అంకుశం న్యూస్ తిరుమల సెప్టెంబర్ 15:** తిరుమల తిరుపతి దేవస్థానానికి 20 లక్షల విరాళం అందజేశారుక్యాంప్ కార్యాలయంగ్రామానికి చైర్మన్ బీఆర్ నాయుడుని కలిసి విరాళం డిడిలను అందజేసిన మంగళగిరి కి చెందిన మన్యం శ్రీనివాసరావ్, అరుణ దంపతులు కుమార్తెలు మన్యం హారిక పేరు పై ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్ కు రూ 10,00,116....మన్యం హరిత పేరు పై ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్ కు రూ 10,00,116 విరాళం టీటీడీ బోర్డు సభ్యురాలు జానకీదేవి సమక్షంలో విరాళం అందజేసిన దాతలు, దాతలను అభినందించిన చైర్మన్.

# భీమేశ్వర స్వామి దేవస్థానం లో పాలక మండలి ప్రమాణస్వీకారానికి హాజరైన మంత్రి తండ్రి





**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 15:** రామచంద్రపురం మండలం ద్రాక్షారామ భీమేశ్వర స్వామి దేవస్థానం లో వెంచేసి ఉన్న అన్నపూర్ణ విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర దక్షిణ మూర్తి దేవస్థానం కొత్త పాలక మండలి ఏర్పాటు అయినది చైర్మన్ గా కాకర్లపూడి గోపాల నర్సరాజు బహదూర్ మరో 9మంది సభ్యులతో పాలక మండలి ప్రమాణ స్వీకారం కార్యక్రమం అంగరంగ వైభవం గా జరిగింది ఈ కార్యక్రమం నికి అధ్యక్షులు గా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ సత్యం ,మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిషి,ap నటక అకాడమీ డైరెక్టర్ పెంకే అన్నపూర్ణ సాంబాశివ రావు,సొసైటీ చైర్మన్ ముప్పనపల్లి గణేష్,ఆళ్ల బుజ్జి అల్లం రామకృష్ణ సలాది శ్రీను అకేటి సురేష్ నాయిన బ్రాహ్మణ సంఘభీమేశ్వర స్వామి దేవస్థానం లో పాలక మండలి ప్రమాణస్వీకారానికి హాజరైన మంత్రి తండ్రి విశ్వ బ్రాహ్మణ సంఘము నాయకులు పాలుగోన్నారు. అదనపు కమీషనర్ దుర్గ భవాని, ఇన్స్పెక్టర్, R బాలాజి యాళ్ల సత్యనారాయణ నియోజక వర్గం కూటని నాయకులు సత్యం మాట్లాడుతూ తర తర ల నుండీ రాజు కుటుంబం. ఈ నిజయోజక వర్గానికి ఏనలేని సేవలు చేసారని వారి సేవలు ఎప్పుడు స్మరించు కోవటం మన భాద్యత అని ప్రమాణం స్వీకారం చేసిన సభ్యులని ఉద్దేశించి. ఈ. పదవి భాద్యత తో భక్తి తో చేయాలనీ ఎంతో పుణ్యం చేసుకుంటే గాని ఈ అవకాశం రాదు అని కొనియాడారు. గోపాల రాజు మాట్లాడుతూ..గుడి అభివృద్ధి చేయ వాల్సిన అవసరం ఉంది అని..కానీ సెంటర్ సెంటర్ ఆర్కియాలజి. అనుమతులు ఆలస్యం అవుతున్నాయి. దీని నీ మంత్రి, ఎంపీ దృష్టి కి తీసుకు వెల్లి అభి వృద్ధి చేస్తాం అని మాట ఇచ్చారు

# జాతీయ సేవా రత్న అవార్డ్ అందుకున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి



**అంకుశం న్యూస్ విజయవాడ సెప్టెంబర్ 15:** విజయవాడలోని అక్కినేని నాగేశ్వరరావు ఆడిటోరియంలో జరిగిన మదర్ సర్వీస్ సొసైటీ మూడవ వార్షికోత్సవం సందర్భంగా వేరు వేరు రాష్ట్రాలలో స్వచ్ఛందంగా సేవ చేస్తున్నటువంటి వారికి అవార్డ్స్ అందించడం జరిగింది ఈ అవార్డ్స్ ఫంక్షన్ లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్, బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులకు జాతీయ సేవా రత్న అవార్డ్ సినిమా హీరోయిన్ కుమారి రజిత షాండే మల్లాడి ప్రసాద్ చేతుల మీదుగా అందించారు. అనంతరం సంస్థ వ్యవస్థాపకులు మల్లాడి ప్రసాద్ మాట్లాడుతూ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు స్వచ్ఛందంగా అనాధ శవాలకి అంత్యక్రియలు నిర్వహించటం మిగులు భోజనాలు పంపిణీ చేయడం చెట్లు నాటే కార్యక్రమాలు పేద పిల్లల విద్యకు సంబంధించినవి విద్యా సామాగ్రి అందిచడం అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆధ్యాత్మికంగా యోగా క్లాసులు చేపిస్తూ ప్రపంచ ఆధ్యాత్మిక గురువులు రవిశంకర్ గురూజీ దగ్గర శిష్యులుగా ఉండటం ఇంకా పలు రకాల సేవలు చేస్తున్నందుకు ఈ అవార్డ్ అందించినందుకు నాకు మా సంస్థ సభ్యులకు చాలా ఆనందంగా ఉందని ఎం ప్రసాద్ నారాయణరెడ్డిని కొని యాడారు. అవార్డ్ అందుకున్న నారాయణరెడ్డి మాట్లాడుతూ సంస్థ వ్యవస్థాపకులు మల్లాడి ప్రసాద్ కు నేను చేస్తున్న సేవలను గుర్తించి జాతీయ సేవా రత్న అవార్డ్ అందించినందుకు ఆయనకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ గిద్దలూరు బద్వేల్ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆకృతి ఎస్ ఎస్ చైర్మన్ కటారు రమాదేవి భారతీయ జనతా పార్టీ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు సుశీల రెడ్డి దాదాపు 150 కి పైగా ఎన్జీవో సంస్థల యజమానులు పాల్గొన్నారు.

# అశోక్ కుమార్ఏలూరు రేంజ్ ఐ జి పి నికలిసిన జిల్లా ఎస్పీ వి .విద్యాసాగర్ నాయుడు



**అంకుశం న్యూస్ విజయవాడ సెప్టెంబర్ 15:** కృష్ణా జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్ గారు ఈరోజు ఏలూరు రేంజ్ ఐ జి పి జి.వి.జి అశోక్ కుమార్ ఐపిఎస్., గారిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ కి ఐ జి పి శు భాకాంక్షలు తెలియజేశారు.

# ఫెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఇంజనీర్స్ డే



తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 15: స్టేట్ గవర్నమెంట్ ఫెన్షనర్స్ అసోసియేషన్ అనపర్తి యూనిట్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే ఘనంగా నిర్వహించారు. సోమవారం పివిఎన్ సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు కెజికె మూర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేశారు. యూనిట్ కార్యదర్శి గొలుగూరి రామారెడ్డి, కె సాల్మన్ రాజు విశ్వేశ్వరయ్య జీవిత విశేషాలు, సేవలు వివరించారు. అనంతరం ఈనెల 7వ తేదీన జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు కె జి కే మూర్తి, ట్రెజరర్ పామర్తి గోపాలరావు, సహ అధ్యక్షులు ఎండి అక్బర్, కార్యనిర్వహణ కార్యదర్శి జార్జి, సహ అధ్యక్షులు చాగంటి సుబ్రహ్మణ్యం, సహ కార్యదర్శి కే సాల్మన్ రాజును అనపర్తి యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు సత్కరించారు. అదేవిధంగా రిటైర్డ్ ఇంజనీర్ ఎం వి కృష్ణారెడ్డి, ఎస్ వెంకట రామారెడ్డిని జిల్లా అధ్యక్షులు మూర్తి, జిల్లా కార్యవర్గ సభ్యులు పివిఎన్ సూర్యనారాయణ ఘనంగా సత్కరించారు.

# చట్ట పరిధిలో సమస్యలు పరిష్కరించండి





– జిల్లా పోలీస్ ప్రజా ఫిర్యాదుల వేదికకు కు 121 పిటీషన్లు

– జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 15:** అనంతపురం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులు చట్ట పరిధి లోని అంశాలనువెంటనే పరిష్కరించాలని ప్రజలకు పోలీస్ శాఖ పట్ల నమ్మకం కలిగే విధంగా వ్యవహరించాలనిఅనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ అధికారులకు ఆదేశించారుజిల్లా పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈరోజు (సోమవారం) "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)" కార్యక్రమాన్ని లిజిల్లా ఎస్పీ పి.జగదీష్ నిర్వహించారు.ప్రజల సమస్యలను నేరుగా విని, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించారు. కుటుంబ కలహాలు, అత్తారింటి వేదింపులు, రస్తా తగాదాలు, తదితర సమస్యలపై ఫిర్యాదులు అందజేసిన పిటీషనర్లులి ఎస్పీ జగదీష్ ఫిర్యాదులపై సంబంధిత పోలీసు అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, చట్టపరిదిలో "సత్వర న్యాయం అందించాలి – ఆలస్యం చేయరాదు" అని జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశించారు. చట్టపరమైన చర్యలు తీసుకున్న వెంటనే వివరాలతో కూడిన నివేదికలను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని సూచించిన జిల్లా ఎస్పీ జగదీష్ ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు డీసీఆర్బీ సి.ఐ హరినాథ్ PGRS కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ధర్మవరం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్

– 10మందికి రూ. 9.95లక్షల చెక్కులు పంపిణీ చేసిన శ్రీరామ్



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 15:** శ్రీ సత్య సాయి జిల్లాలోని ధర్మవరం నియోజకవర్గంలో పేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ధర్మవరం టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూఎన్టీఆర్ వైద్య సేవల విషయంలో ప్రభుత్వంపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సూచించారు. ధర్మవరం నియోజకవర్గంలోని పలువురికి ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మొత్తం 10మందికి 9.95లక్షల రూపాయల చెక్కులను శ్రీరామ్ అందజేశారు. చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు ఆయనతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవలు అందక.. ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ముఖ్యమంత్రి ఆదుకుంటున్నారన్నారు. అయితే గత కొన్ని రోజులుగా మెడికల్ కళాశాలల నిర్మాణాలు, ఎన్టీఆర్ వైద్య సేవల విషయంలో దుష్ప్రచారం చేస్తోందన్నారు. ఇలాంటి ప్రచారాలను నమ్మవద్దని.. మెడికల్ కళాశాలలతో పాటు ఎన్టీఆర్ వైద్య సేవల్ని ఎక్కడా ప్రైవేటుపరం చేయడం లేదన్నారు. పేదలకు వైద్యాన్ని మరింత చేరువ చేసే విధంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయాలు ఉంటాయని శ్రీరామ్ స్పష్టం చేశారు...